క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



ముసునూరు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కాట్రేనిపాడు, వేల్పుచర్ల గ్రామాల్లో నూజివీడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కంబాల కృష్ణవేణి రాంబాబు, మాజీ ఎంపీపీ ఆర్. కృష్ణకుమారి, మండల పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ కాండూరి శ్రీరామచంద్ర, పార్టీ గ్రామ అధ్యక్షుడు జూలపల్లి దేవేంద్రనాథ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావును, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సొంగా వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను స్వాగతించాలి



నూజివీడు: ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి సంక్షేమ పాలనను స్వాగతించాలని ఎమ్మెల్యే సోదరుడు మేకా మోహనగోపాల అప్పారావు కోరారు. పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం రాత్రి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొప్పుల ప్రదీప్, నాయకులు రెంటపల్లి రాజ్‌కుమార్, కాలి సుగుణరావు, చేబత్తిన మున్నా పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు పట్టంకట్టండి

నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి: కులం, మతం, పార్టీల ప్రమేయం లేకుండా అర్హతే ప్రామాణికంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని పథకాలను, ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించామని, మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కోరారు. మండలంలోని వడ్లమాను, చొప్పరమెట్ల, అమ్మవారిగూడెం, నరసింగపాలెం, చిన్నాగిరిపల్లి, తోటపల్లిలో రాజ్యసభ సభ్యుడు గొల్లపల్లి బాబూరావుతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్ అప్పారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు గొల్లపల్లి బాబూరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అక్క, చెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలకు నేరుగా వివిధ పథకాల సొమ్మును జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. బీసీ, ఎస్సీలను రాజ్యసభకు పంపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రతాప్ అప్పారావు ఎప్పుడూ నూజివీడు ప్రజల



నరసింగపాలెంలో బైక్‌పై ప్రచారం చేస్తున్న ప్రతాప్ అప్పారావు

బాగు కోసం పరితపిస్తుంటారని, ఆయనను గెలిపించుకుంటేనే నూజివీడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నా ఎంపీ నిధులను అత్యధికంగా నూజివీడు అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

రాజధాని పేరుతో నమ్మించి మోసం చేసిన చంద్రబాబు..

ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలివ్వడం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించడం చంద్రబాబు నైజమని విమర్శించారు. ఆయనకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. నూజివీడును రాజధాని చేస్తానని గతంలో చంద్రబాబు ప్రకటించి నియోజకవర్గ ప్రజలను నమ్మించి మోసం చేసిన విషయాన్ని ఇక్కడ ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. నూజివీడు టీడీపీ అభ్యర్థి పార్థసారథి పెనమలూరు నుంచి వచ్చి ప్రశాంతంగా ఉండే నియోజకవర్గంలో రౌడీయిజం చేయాలని చూస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా సునీల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల అనూష, జెడ్పీటీసీ పిన్నిపోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సీనియర్ నాయకులు బెజవాడ రాంబాబు, సర్పంచ్‌లు మొగుదాటి పురుషోత్తం, పల్లగాని జమదగ్ని, ఎంపీటీసీ రాణి మేకల సత్యనారాయణ, నాయకులు బెజవాడ హర్ష, జల సూత్రం కృష్ణ, పల్లగాని కోటేశ్వరరావు, సింహాద్రి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వమే మళ్లీ రావాలి

● మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు

పొందుగల(మైలవరం): రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే మళ్లీ రావాలని, అప్పుడే పేదలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సామాన్యుడినైన తనకు ఎమ్మెల్యే సీటు కేటాయించడం పేదలు, బడుగు, బలహీనవర్గాల పట్ల ముఖ్యమంత్రి జగనన్నకు ఉన్న ఆదరణ తెలుస్తోందన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేదల జెండా వైఎస్సార్ సీపీ జెండా అని, మైలవరం గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. గ్రామస్తులు తిరుపతిరావుకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి



తిరుపతిరావుకు హారతి ఇస్తున్న మహిళ

తీసుకు వచ్చేందుకు మేమంతా సిద్ధం అని గ్రామస్తులు తెలిపారు. ఏ కష్టం వచ్చినా మీ అందరికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తిరుపతిరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొందుగల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కుటుంబ సభ్యుల ప్రచారం..

ఇబ్రహీంపట్నం: సామాన్య కుటుంబానికి చెందిన సర్నాల తిరుపతిరావును చట్టసభకు పంపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇబ్రహీంపట్నంలోని వివిధ ప్రాంతాల్లో తిరుపతిరావు సోదరుడు సర్నాల స్వామి, కుమార్తె భవానీ, కుమారుడు మణికంఠ ఆదివారం ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను



ఇబ్రహీంపట్నంలో ప్రచారం చేస్తున్న స్వామి, నాయకులు

కోరారు. నవరత్న పథకాలు, నూతన మేనిఫెస్టోను వివరించారు. మేడపాటి నాగిరెడ్డి, నల్లమోతు బోసు, నల్లమోతు లక్ష్మి, ప్రకాశ్, దయాకర్, చిన్నయ్య, రాయపూడి వెంకటరావు, కోలకాని శ్రీనివాసరావు, వెంకటరత్నం, కృష్ణ, పాల్గొన్నారు.

● జి.కొండూరు: వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ జి.కొండూరులో సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ వేములకొండ రాంబాబు, సర్నాల తిరుపతిరావు తమ్ముడు స్వామి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగి తీగ, యాసిడ్ చోరీలపై కేసు నమోదు

ముసునూరు: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగ, యాసిడ్ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం.. లోపూడి, గుళ్లపూడి గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసిన మూడు ట్రాన్స్‌ఫార్మర్లలోని రూ.9 వేల విలువైన రాగి తీగ, యాసిడ్‌ను గత ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగంతకులు చోరీ చేశారు. దీనిపై రైతుల నుంచి రమణక్కపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ హేమ సుందర కుమార్‌కు ఫిర్యాదులు అందాయి. ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

చంటినాయన

నూజివీడు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకు ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) అన్నారు. పట్టణంలోని 17, 18 వార్డుల్లో ఆదివారం రాత్రి చంటినాయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకటప్రతాప్ అప్పారావుకు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నూజివీడు–ఆగిరిపల్లి రహదారిని రూ.33 కోట్లతో అభివృద్ధి చేశామని, ఏరియా ఆసుపత్రిలో రూ.21.15 కోట్లతో జీ+3 నూతన భవనాన్ని నిర్మించి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను పట్టణంతో



నూజివీడులోని 17వ వార్డులో ప్రచారం చేస్తున్న చంటినాయన

పాటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేశామని చెప్పారు. మైలవరం రోడ్డు నుంచి విస్సన్నపేట రోడ్డుకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.25కోట్లను మంజూరు చేయించామన్నారు. పట్టణంలో డ్రెయినేజీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.16 కోట్లు, క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి రూ.1.40 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. అధికారంలోకి రాగానే ఈ పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్

నూజివీడు: రెండురోజుల పాటు పట్టణంలోని ట్రిపుల్ ఐటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో మొత్తం 1,452 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వై. భవానీశంకరి ఆదివారం రాత్రి తెలిపారు. వీరిలో 871 మంది నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారు కాగా, మిగిలిన వారు తిరువూరు, ఇతర నియోజకవర్గాల వారు ఉన్నారన్నారు. ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోని వారి కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 7, 8 తేదీల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ తీసుకొని వచ్చిన వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామని చెప్పారు.



నూజివీడులో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి భవానీశంకరి

భూహక్కు చట్టంపై టీడీపీ దుష్ప్రచారం

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: రాష్ట్రంలో భూ యజమానుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తెలుగుదేశం నాయకులు వక్రభాష్యం చెప్పడం దారుణమని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు 18వ వార్డులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వామిదాసు మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న టీడీపీ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వైఎస్సార్ సీపీపై బురద చల్లడం సూర్యుడిపై ఉమ్మివేసిన చందంగా ఉందని చెప్పారు. ఎన్నికల సంఘం సైతం ఈ దుష్ప్రచారాలను తీవ్రంగా పరిగణించిందన్నారు. రాష్ట్రంలోని 11 వేల గ్రామాల్లో సర్వే జరుగుతోందని, రైతులు సంతృప్తికరంగా ఉన్నారని స్వామిదాసు వివరించారు. ఇకనైనా తాము చేయనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేసి ఓట్లడగడం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నేర్చుకోవాలని హితవు పలికారు. టీడీపీ కూటమి ప్రలోభాలకు ప్రజలు గురికావద్దని సూచించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కాకర్లలో విస్తృతంగా ప్రచారం..

తిరువూరు: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు ఆదివారం రాత్రి మండలంలోని కాకర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకర్ల, రామన్నపాలెం గ్రామాల్లోని ఎస్సీ, బీసీ కాలనీల్లో స్వామిదాసు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానికి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **ANIL KUMAR POLAKAMPALLI** Son of **GOPALA RAO POLAKAMPALLI**, Aged **58** years, resident of **15-177, Alaikhya Asramam Road, Mylavaram Village, Mylavaram Mandal, NTR District - 521230**

Name of political party : **JATIYA JANA SENA PARTY**

Name of Election : **Legislative Assembly**

Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **ANIL KUMAR POLAKAMPALLI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	Name of the Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Judicial First Class Magistrate at Mylavaram & 26-09-2023	C.C No : 592/2012 U/s 149, 188, 341 of IPC Convicted by imposing fine of Rs.700/- U/s.255 (2) Cr.P.C on the charge of violation of law and order in protest of behalf off political party and abstract the traffic at Mylavaram Main Road.	Convicted by imposing fine of Rs.700/-
2	Judicial First Class Magistrate at Mylavaram & 26-06-2022	C.C No : 501/2012 U/s 143, 188, 341 of IPC Convicted by imposing fine of Rs.1500/- each accused In Mega Lock adult on the charge of 27.05.2012 21.00hrs at lakkireddy balireddy Engineering College the YSR Congress Party activists	Convicted by imposing fine of Rs.1500/-
		formed unlawful Assembly through the Prohibitory orders u/s 144Cr.P.C is promulgat in the Mylavaram Circle, organised rasta Roko in front of Lakkireddy balireddy college Engineering of Mylavaram on N.H.- 221 and restrained the vehicular traffic on the road from 09.00 PM. to 09.30PM.	

Sd/- **(ANIL KUMAR POLAKAMPALLI)**
82 – Mylavaram Assembly Constituency

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **TIRAPATHIRAO SARNALA** Son of **S. CHINNA JAMALAIAH, Aged 39 years**, resident **of 14-96, Mylavaram Village, Mylavaram Mandal, NTR Distract, A.P – 521230**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **Legislative Assembly**

Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **TIRAPATHIRAO SARNALA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	Judicial First Class Magistrate at Mylavaram	Crime No : 220/2023 Mylavaram P.S	The charge sheet was not filed pending at Mylavaram P.S	U/s 323, 324, 506 R/w 34 IPC Accused along with other persons beat with hands and legs indiscriminately beat the complainant with stone at his head then received the bleeding head injury and threatened with dire consequences with criminal intimidation
2	Judicial First Class Magistrate at Mylavaram	C.C No : 217/2019 Mylavaram P.S	Await summons of Accused posted for 29.11.2024	U/s 171 (H) 188 R/w 34 IPC and Sec.3&4 of A.P Prevention of Disfigurement of Open Places and Prohibition of Obscene Objectionable posters and advertisement Act 1997 The Accused Violated election code and sec.144 Cr.P.C. Accused tight with YSRCP Party Flags & Pasted Posters form Helipad to LBRCE College with any Permission from Election Commission or Police Department

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	Name of the Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- **(TIRAPATHIRAO SARNALA)**
82 – Mylavaram Assembly Constituency

క్లుప్తంగా

7, 9 తేదీల్లో ఇంటి వద్ద ఓటింగ్

తిరువూరు: 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును ఇంటి వద్ద నుంచి వినియోగించుకునే సదుపాయం ఎన్నికల సంఘం కల్పించిందని తిరువూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో 70 మంది వృద్ధులు, 60 మంది దివ్యాంగులు ఇందుకు అర్హులుగా గుర్తించామని, ఈ నెల 7, 9 తేదీల్లో బీఎల్ఓలు సంబంధిత ఓటర్ల ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహిస్తారని చెప్పారు.

కారల్‌మార్క్స్‌కు నివాళి

తిరువూరు: మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ జయంతి కార్యక్రమం తిరువూరు సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మార్క్స్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్‌మీరా వివరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తూము కృష్ణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సుబానీ, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

తిరువూరు: మండలంలోని వావిలాల శివారు వెంకటేశ్వర నగర్‌లోని ఓ ప్రైవేట్ గోదాములో నిల్వ చేసిన తెలంగాణ మద్యం సీసాలను తిరువూరు పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..గోపాలరావుకు చెందిన గోదామును తనిఖీ చేసి 2,304 తెలంగాణ మద్యం సీసాలను గుర్తించారు. వీటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

అనుమతి లేని రెండు ట్రాక్టర్ల స్వాధీనం

తిరువూరు: మండలంలోని కోకిలంపాడులో ఎన్నికల ప్రచారానికి ఎటువంటి అనుమతి లేకుండా వినియోగిస్తున్న రెండు ట్రాక్టర్లను తిరువూరు పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌ఐ సత్యనారాయణ తనిఖీ చేసి, ఎటువంటి అనుమతి లేని రెండు ట్రాక్టర్లను పోలీసు స్టేషనుకు తరలించారు.

లక్ష మల్లెలతో అర్చన

తిరువూరు: స్థానిక పాత తిరువూరులోని వేంకటాచలస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికి లక్ష మల్లెలతో అర్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవయాజనం వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు తెచ్చిన మల్లెలతో స్వామివారికి విశేష పూజలు చేశారు. వైష్ణవ గోష్ఠి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వమే మళ్లీ రావాలి

- వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఆదరించండి
- మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు
- పొందుగల గ్రామంలో విస్తృత ప్రచారం

పొందుగల(మైలవరం): రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే మళ్లీ రావాలని, అప్పుడే పేదలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సామాన్యుడినైన తనకు ఎమ్మెల్యే సీటు కేటాయించడం పేదలు, బడుగు, బలహీనవర్గాల పట్ల ముఖ్యమంత్రి జగనన్నకు ఉన్న ఆదరణ తెలుస్తోందన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేదల జెండా వైఎస్సార్ సీపీ జెండా అని, మైలవరం గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. గ్రామస్తులు తిరుపతిరావుకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకు వచ్చేందుకు మేమంతా సిద్ధం అని గ్రామస్తులు తెలిపారు. ఏ కష్టం వచ్చినా మీ అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తిరుపతిరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొందుగల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పొందుగల గ్రామంలో తిరుపతిరావుకు హారతి ఇస్తున్న మహిళ

తిరుపతిరావు కుటుంబ సభ్యుల ప్రచారం..

ఇబ్రహీంపట్నం: సామాన్య కుటుంబానికి చెందిన సర్నాల తిరుపతిరావును చట్టసభకు పంపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇబ్రహీంపట్నంలోని వివిధ ప్రాంతాల్లో తిరుపతిరావు సోదరుడు సర్నాల స్వామి, కుమార్తె భవానీ, కుమారుడు మణికంఠ ఆదివారం ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. నవరత్న పథకాలు, నూతన మేనిఫెస్టోను వివరించారు. మేడపాటి నాగిరెడ్డి, నల్లమోతు బోసు, నల్లమోతు లక్ష్మి, ప్రకాశ్, దయాకర్, చిన్నయ్య, రాయపూడి వెంకటరావు, కోలకాని శ్రీనివాసరావు, వెంకటరత్నం, కృష్ణ పాల్గొన్నారు.

- **జి.కొండూరు:** వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ జి.కొండూరులో సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సర్నాల తిరుపతిరావు తమ్ముడు స్వామి



ఇబ్రహీంపట్నంలో ప్రచారం చేస్తున్న సర్నాల స్వామి, నాయకులు



జి.కొండూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **చంద్రాల(మైలవరం):** పేదలు ఆనందంగా జీవించాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. చంద్రాల గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని చెప్పారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని నానికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టంపై టీడీపీ దుష్ప్రచారం

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: రాష్ట్రంలో భూ యజమానుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తెలుగుదేశం నాయకులు వక్రభాష్యం చెప్పడం దారుణమని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు 18వ వార్డులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వామిదాసు మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న టీడీపీ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వైఎస్సార్ సీపీపై బురద చల్లడం సూర్యుడిపై ఉమ్మివేసిన చందంగా ఉందని చెప్పారు. ఎన్నికల సంఘం సైతం ఈ దుష్ప్రచారాలను తీవ్రంగా పరిగణించిందన్నారు. రాష్ట్రంలోని 11 వేల గ్రామాల్లో సర్వే జరుగుతోందని, రైతులు సంతృప్తికరంగా ఉన్నారని స్వామిదాసు వివరించారు. ఇకనైనా తాము చేయనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేసి ఓట్లడగడం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ నెల 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి భారీ మెజారిటీ లభించనుందని, టీడీపీ కూటమి ప్రలోభాలకు ప్రజలు గురికావద్దని సూచించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, తంగిరాల వెంకటరెడ్డి, దారా పద్మ, నాయకులు గత్తం నాగేశ్వరరావు, యరదేశి రామారావు,



కాకర్లలో ప్రచారం చేస్తున్న స్వామిదాసు

దుర్గారావు, జాకీర్, వెలుగోటి ఆదినారాయణ, తిరుమలశెట్టి రాధాకృష్ణ, పరసా నెహ్రూ, సీతారావమ్మ, చలమాల సత్యనారాయణ, ముదిగొండ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాకర్లలో విస్తృతంగా ప్రచారం..

తిరువూరు: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు ఆదివారం రాత్రి మండలంలోని కాకర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకర్ల, రామన్నపాలెం గ్రామాల్లోని ఎస్సీ, బీసీ కాలనీల్లో స్వామిదాసు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానికి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కృష్ణా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్‌పర్సన్ తాళ్లూరి నవీన్, కాకర్ల ఎంపీటీసీ బేబీ, జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్

మైలవరం: పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగం ఆదివారం ప్రశాంతంగా జరిగిందని మైలవరం నియోజకవర్గ ఎన్నికల అధికారి పి. సంపత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల డ్యూటీలో పాల్గొనే సిబ్బంది 150 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. మైలవరం రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. ఇదే విధంగా 7, 8 తేదీలలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

- **తిరువూరు:** ఎన్నికల విధులకు నియమితులైన ప్రభుత్వోద్యోగులు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రెండో రోజు ఆదివారం తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తిరువూరు నియోజకవర్గంలో మొత్తం 1,762 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు మంజూరు చేయగా, తొలిరోజు 507 మంది, ఆదివారం 612 మంది ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ పొందని ఉద్యోగులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఎన్నికల విదుల్లో ఉన్న ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తామని వివరించారు.



తిరువూరులో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న ఉద్యోగులు

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

ఇబ్రహీంపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, 2024 మేనిఫెస్టోకు ఆకర్షితులై మూలపాడు గ్రామానికి చెందిన మాకాని మోహనరావు, మాకాని చిన్నప్రసాద్, మాకాని నాగరాజు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మాజీ జెడ్పీటీసీ జోగి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా బ్రహ్మం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావు విజయానికి కృషి చేయాలని వారు సూచించారు. రైతు విభాగం మండల అధ్యక్షుడు గొట్టిముక్కల పోతురాజు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి జోజి పాల్గొన్నారు.

జనసేన నుంచి..

ఇబ్రహీంపట్నం: జనసేన పార్టీ యువజన విభాగం నాయకులు జమల్‌కుమార్, కుంచం శ్రీనివాస్ వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మాజీ జెడ్పీటీసీ జోగి వెంకటేశ్వరరావు, మండల పరిశీలకులు చల్లా బ్రహ్మేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రాయపూడి వెంకటరావు, గొల్లపూడి ప్రసాద్, నల్లమోతు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

క్రీస్తు మార్గం అనుసరణీయం



మైలవరం: క్రీస్తు మార్గం అనుసరణీయమని విజయవాడ కథోలిక పీఠాధిపతి తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. మైలవరం శాంతినగర్‌లోని ఆర్‌సీఎం చర్చి విచారణ ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రైస్తవ సహాయ మాత దేవాలయం స్వర్ణోత్సవాలు మూడో రోజు ఆదివారం ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. విశ్వాసంతో చేసిన ప్రార్థనల వల్ల ఎన్నో మేలులు జరుగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేసిన మత గురువులను సత్కరించారు. విచారణ గురువు కె. అనిల్ ఫ్రాన్సిస్ 150 మంది బాలబాలికలకు తొలిసారిగా దివ్య సత్ప్రసాదం అందించారు. ప్రేమ విందు నిర్వహించారు.

భగవద్గీత పఠనం

విస్సన్నపేట: స్థానిక షిర్డీ సాయి సేవా మందిరం ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పఠనంలో శిక్షణ ఇస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు భగవద్గీత పఠనం తరగతులు జరుగుతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

మజ్జిగ పంపిణీ

విస్సన్నపేట: స్థానిక వాసవీ వాకర్స్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో బాటసారులకు ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేశామని వాసవీ వాకర్స్, ఆర్యవైశ్య ప్రముఖులు తెలిపారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **ANIL KUMAR POLAKAMPALLI** Son of **GOPALA RAO POLAKAMPALLI**, Aged **58** years, resident of **15-177, Alaikhya Asramam Road, Mylavaram Village, Mylavaram Mandal, NTR District - 521230**

Name of political party : **JATIYA JANA SENA PARTY**

Name of Election : **Legislative Assembly**

Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **ANIL KUMAR POLAKAMPALLI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	Name of the Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	**Judicial First Class Magistrate at Mylavaram & 26-09-2023**	**C.C No : 592/2012 U/s 149, 188, 341 of IPC** **Convicted by imposing fine of Rs.700/- U/s.255 (2) Cr.P.C on the charge of violation of law and order in protest of behalf off political party and abstract the traffic at Mylavaram Main Road.**	**Convicted by imposing fine of Rs.700/-**
2	**Judicial First Class Magistrate at Mylavaram & 26-06-2022**	**C.C No : 501/2012 U/s 143, 188, 341 of IPC** **Convicted by imposing fine of Rs.1500/- each accused In Mega Lock adult on the charge of that on 27.05.2012 21.00hrs at lakkireddy balireddy Engineering College the YSR Congress Party activists**	**Convicted by imposing fine of Rs.1500/-**
		formed unlawful Assembly through the Prohibitory orders u/s 144Cr.P.C is promulgat in the Mylavaram Circle, organised rasta Roko in front of Lakkireddy balireddy college Engineering of Mylavaram on N.H.- 221 and restrained the vehicular traffic on the road from 09.00 PM. to 09.30PM.	

Sd/- **(ANIL KUMAR POLAKAMPALLI)**
82 – Mylavaram Assembly Constituency

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **TIRAPATHIRAO SARNALA** Son of **S. CHINNA JAMALAIAH, Aged 39 years,** resident **of 14-96, Mylavaram Village, Mylavaram Mandal, NTR Distract, A.P – 521230**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **Legislative Assembly**

Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **TIRAPATHIRAO SARNALA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	**Judicial First Class Magistrate at Mylavaram**	**Crime No : 220/2023 Mylavaram P.S**	**The charge sheet was not filed pending at Mylavaram P.S**	**U/s 323, 324, 506 R/w 34 IPC** **Accused along with other persons beat with hands and legs indiscriminately beat the complainant with stone at his head then received the bleeding head injury and threatened with dire consequences with criminal intimidation**
2	**Judicial First Class Magistrate at Mylavaram**	**C.C No : 217/2019 Mylavaram P.S**	**Await summons of Accused posted for 29.11.2024**	**U/s 171 (H) 188 R/w 34 IPC and Sec.3&4 of A.P Prevention of Disfigurement of Open Places and Prohibition of Obscene Objectionable posters and advertisement Act 1997** **The Accused Violated election code and sec.144 Cr.P.C. Accused tight with YSRCP Party Flags & Pasted Posters form Helipad to LBRCE College with any Permission from Election Commission or Police Department**

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	Name of the Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**

Sd/- **(TIRAPATHIRAO SARNALA)**
82 – Mylavaram Assembly Constituency